

లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలను అందజేస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

• బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవీపేట, మే 20 (ఆంధ్రజ్యోతి): రెండో విడతలో పలు గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వెంటనే చేపట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని నాడాపూర్, జన్నేపల్లి, నవీపేట, నాగేపూర్, మద్దెపల్లిలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరైన వారికి ఉచితంగా ఇసుక, మొరాన్ని కేటాయిస్తామన్నారు. ఇళ్లు నిర్మించుకునే వారికి మహిళా సంఘాల ద్వారా సంఘ సభ్యులకు రూ.75వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందించడం జరుగుతుందని అన్నారు. సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారికి విడతల వారిగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నవీపేట గ్రామం మధ్యన ప్రతి శనివారం జరిగే మేకల సంత వలన ఇబ్బందులు ఏర్పడుతున్నందున గ్రామ శివారులో సంత నిర్వహణకు ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నవీపేట మార్కెట్ స్థలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న గుంతలను మొరంతో పూడ్చడానికి 20లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలను ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు మండలంలోని సిరన్‌పల్లిని సందర్శించి గ్రామంలో మొదటి విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మోస్రా సాయిరెడ్డి, భగవాన్, మద్దెపల్లి కిషన్‌రావు, లక్ష్మి నారాయణ గౌడ్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 116 మంది కానిస్టేబుళ్ల బదిలీ

• ఐదేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న విధులు నిర్వహిస్తున్న వారిని బదిలీ చేసిన సీపీ



నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా కానిస్టేబుళ్ల బదిలీ అయ్యారు. జిల్లావ్యాప్తంగా 116 మందిని బదిలీచేస్తూ సీపీ సాయిచైతన్య మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఐదేళ్లుగా ఒకేచోట పని చేస్తున్న వారికి ఇతర చోట్లకు బదిలీ చేశారు. గత 15, 20 రోజులుగా కానిస్టేబుళ్లకు సీపీ సాయిచైతన్య ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారు ఎంచుకున్న చోటుకు లేదా అనుకూలంగా ఉన్నచోట్లకు కానిస్టేబుళ్లను పరస్పర అంగీకారంతో బదిలీలు చేశారు. సుదీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న స్థానచలనం కల్పించారు.

ఖరీఫ్‌కు సన్నద్ధం

• గ్రామాల్లో దుక్కులను సిద్ధం చేస్తున్న రైతులు • జూన్ ఆరంభం నుంచే పంటలు వేసేందుకు ఏర్పాట్లు

• మొక్కజొన్న, పసుపు, సోయా సాగుకు రైతుల మొగ్గు • అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా వ్యవసాయ శాఖ

నిజామాబాద్, మే 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వానాకాలం సాగు కోసం రైతులు సన్నద్ధమవుతున్నారు. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటూనే పంటలు వేసేందుకు దుక్కులను సిద్ధం చేస్తున్నారు. నల్లమట్టి వేయడంతో పాటు జూన్ ఆరంభంలో వర్షాలు పడగానే విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆరుతడి పంటలు పసుపు, మొక్కజొన్న, సోయాసాగు చేసేందుకు విత్తనాలు సమకూర్చుకుంటున్నారు. ఒకవేళ వర్షాలు ఆలస్యమైనా బోర్ల కింద పంటలు సాగు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా ఆరుతడి పంటలను సాగుచేయడం తోపాటు తర్వాత వరి సాగు చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. యాసంగిసాగు ముగియడంతో రైతులంతా పంటల సాగుపైనే దృష్టిపెట్టి భూములను చదును చేస్తున్నారు. పశువుల ఎరువులను, నల్లమట్టిని వేసి పంటలకు అనుగుణంగా తయారుచేస్తున్నారు. వానాకాలం వర్షాలు పడగానే పెద్దఎత్తున విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. విత్తనాలతోపాటు ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. వానాకాలం సాగుకోసం రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తుండగా అధికారులు మాత్రం తనిఖీలు కొనసాగిస్తున్నారు. నాసిరకం విత్తనాలు అమ్మకుండా చూడటంతోపాటు గుర్తింపు పొందిన విత్తనాలను అమ్మేలా చర్యలను చేపట్టారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు రశీదులు ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలను ఇచ్చారు.



డొంకేశ్వర్‌లో పంట సాగు కోసం దుక్కులను సిద్ధం చేస్తున్న రైతు



అమ్మకానికి సిద్ధంగా మొక్కజొన్న విత్తనాలు

వరి, ఆరుతడి పంటల సాగుకు ఏర్పాట్లు

జిల్లాలో యాసంగి సాగు ముగియడంతో రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ వానాకాలంలో కూడా వరితోపాటు ఆరుతడి పంటలు వేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జిల్లాలో 80 శాతానికి పైగా వరిసాగు అవుతుండగా మొక్కజొన్న, సోయా, పసుపుతోపాటు ఇతర పంటలు కూడా వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరుతడి పంటల్లో పసుపు, మొక్కజొన్నకు డిమాండ్ పెరగడంతో ఈ వానాకాలంలో ఎక్కువ మంది రైతులు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జూన్ ఆరంభం నుంచి వానాకాలం సాగు మొదలు కానుండటంతో ముందస్తుగా పంట చేనులను దున్నుతున్నారు. విత్తనాలు వేసేందుకు అనుకూలంగా తయారు చేస్తున్నారు. భూమిలో భూసారాన్ని పెంచేందుకు పశువుల ఎరువు, కోళ్ల ఎరువుతోపాటు నల్లమట్టిని ఎక్కువగా వేస్తున్నారు. భూమిలో భూసారం పెంపునకు ప్రయత్నాలు చేస్తూనే వానాకాలం సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలో గతకొన్నేళ్లుగా రైతులు ఎక్కువగా విత్తన ఉత్పత్తిపైనే దృష్టిపెట్టి ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో పేరొందిన కంపెనీలు కూడా ఇక్కడి రైతులకు మొక్కజొన్న, సోయా విత్తనాలను అందించి విత్తనోత్పత్తి జరిగే విధంగా అవకాశం ఇస్తున్నారు. ఆ రైతుల నుంచి ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. విత్తన ఉత్పత్తి ముఖ్యంగా ఫౌండేషన్ సీడ్, బ్రీడర్ సీడ్ వేయడంతో దిగుబడి కూడా పెరుగుతుండటంతో ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో ఆర్మూర్, నిజామాబాద్ డివిజన్ పరిధిలో ఎక్కువ మొత్తంలో సాగు అయ్యే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. ఆరుతడి పంటలు కూడా ఈ డివిజన్ పరిధిలోనే ఎక్కువగా సాగు అవుతుండటంతో రైతులు ముందస్తుగా విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకుంటున్నారు.

జోరుగా విత్తనాల బస్తాల విక్రయాలు

మొక్కజొన్నకు సంబంధించి వివిధ కంపెనీలకు చెందిన 4కిలోల బ్యాగు అందుబాటులోకి తెచ్చారు. ఒక్కో కంపెనీ బట్టి 4కిలోల విత్తన బస్తాకు రూ.1700 నుంచి రూ.2వేల వరకు ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నారు. సోయా విత్తనాలు కూడా 20కిలోల బ్యాగులను అందుబాటులోకి తీసుకువచ్చారు. రైతులకు అమ్మకాలు చేస్తున్నారు. ధరలు కూడా కంపెనీ బట్టి రూ.2500 నుంచి రూ.3వేల వరకు అమ్మకాలను చేస్తున్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో 5లక్షల 60వేల ఎకరాలకు పైగా సాగుఅవుతుందని అంచనా వేశారు. దీనిలో 4లక్షల 37వేల ఎకరాల వరకు వరి సాగు అవుతుందని అంచనా వేయగా మిగతా విస్తీర్ణంలో మొక్కజొన్న, పసుపు, సోయా ఎక్కువశాతం వేస్తారని అంచనాకు వచ్చారు. జిల్లాలో పెసర, కంది, మినుము, శెనగ పంటలు మరో 10వేల ఎకరాల వరకు వేస్తారని అంచనా వేశారు. వీటికి సంబంధించిన విత్తనాలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలను చేపట్టారు. వరికి సంబంధించి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేస్తున్నారు. మొక్కజొన్న, సోయా విత్తనాలు మాత్రం ప్రైవేటు డీలర్ల ద్వారానే సరఫరా కొనసాగిస్తున్నారు. వానాకాలానికి సమయం దగ్గర పడుతుండటంతో వ్యవసాయ శాఖ తరఫున ఆయా మండలాల పరిధిలో విత్తనాల అమ్మకాలపై దృష్టిపెట్టారు. నాసిరకం విత్తనాలు అమ్మకుండా తనిఖీలను చేస్తున్నారు.

రశీదులు తీసుకోవాలంటున్న అధికారులు

విత్తనాల కొనుగోలుకు సంబంధించిన రశీదులను రైతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆ విత్తనాలు వేయడం వల్ల పంటలు దెబ్బతింటే ఆ రశీదులను బట్టి నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని వారు వివరిస్తున్నారు. వీటిపై అధికారులు తనిఖీల ను కొనసాగించడంతోపాటు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసి మరిన్ని తనిఖీలు చేసేందుకు వ్యవసాయశాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. రైతులు మాత్రం విత్తనాలతోపాటు ఎరువులు కొనుగోలు చేస్తూ పంటలు వేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జూన్‌లో వర్షాలు కురిసిన వెంటనే విత్తనాలు విత్తేందుకు రైతులు సిద్ధమంటున్నారు. వర్షాలు ఆలస్యమైనా బోర్ల కింద సాగు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో వానాకాలం సాగుకు అవసరమైన ఏర్పాట్లను వ్యవసాయ శాఖ తరఫున చేపట్టామని జిల్లా అధికారి వీరయ్య తెలిపారు. రైతులకు కావాల్సిన విత్తనాలను సహకార సంఘాల ద్వారా అందిస్తున్నామని, మొక్కజొన్న, సోయా విత్తనాలకు సంబంధించి డీలర్ల ద్వారా సరఫారా చేస్తున్నామని వెల్లడించారు. ఎరువులు పంటల విస్తీర్ణానికి అనుగుణంగా తెప్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



బుస్సాపూర్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

భూభారతి అర్జీలపై క్షేత్రస్థాయి విచారణ

• కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

మెండోర, మే 20 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం కింద దాఖలైన దరఖాస్తులను నిశితంగా పరిశీలన జరుపుతూ, పక్కాగా క్షేత్రస్థాయి విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం భూభారతి పైలెట్ ప్రాజెక్టు మెండోర మండలంలోని అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు ప్రజల నుంచి భూ సంబంధిత అంశాలపై అర్జీలు స్వీకరించిన నేపథ్యంలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు సిబ్బందితో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియతీరును కలెక్టర్ పరిశీలించారు. మండలంలో బుస్సాపూర్, దూదిగాం సందర్శించి ఫీల్డ్ ఎంక్వయిరీ జరుపుతున్న విధానాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో దరఖాస్తుదారులు స్థానికంగా ఉన్నారా లేదా అన్నది గమనించారు. అర్జీదారులతో సమావేశమై వారు ఏ అంశాలపై దరఖాస్తులు చేసుకున్నారు అనే వివరాలను ఆరా తీశారు. రెవెన్యూ బృందాలు క్షేత్ర విచారణ సందర్భంగా పరిశీలిస్తున్న అంశాల గురించి వారిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూభారతి చట్టంలోని నిబంధనలను అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెండోర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న డెస్క్ వర్క్ ప్రక్రియను తనిఖీ చేశారు. డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరుపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా డెస్క్‌వర్క్, ఫీల్డ్ వెరిఫికేషన్‌లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్లు శ్రీకాంత్, మల్లయ్య, కిరణ్మయి, సంతోష్, రెవెన్యూసిబ్బంది ఉన్నారు.

రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు

• మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, మే20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాజకీయ కక్షలో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామలమైందని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిందని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ పూర్తిచేశారని, తెలంగాణ ప్రజల సాగునీటి సమస్యలను తప్పించడంతో పాటు కోటి ఎకరాలకు సాగునీరు అందించారని తెలిపారు. ఆయన కాళేశ్వరంతో పాటు ఇతర ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం వల్లనే ఇప్పుడు పంటలకు సాగునీరు అందుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్ని రాజకీయ కక్షలో భాగంగానే ఈ నోటీసులు జారీ చేశారని, సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాక ప్రజల దృష్టిని మర్లించేందుకు అవసరమైనపుడల్లా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఈ సందర్భంగా మండిపడ్డారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు సహించరని, ఎన్నో కష్టాలకోర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు అభివృద్ధిలో దేశంలోనే మొదటిస్థానంలో ఉండే విధంగా కేసీఆర్ పనులు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుపై నోటీసులు కాంగ్రెస్ రాజకీయాల్లో భాగమేనని ఆయన ఆరోపించారు.

పాడి రైతుకు ప్రోత్సాహం కరువు

• అటకెక్కిన పశుక్రాంతి పథకం

• జిల్లాలో కరువైపోతున్న స్వచ్ఛమైన పాలు

7

డబుల్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేదెన్నడో?

• లబ్ధిదారులకు అందని డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

• దుబ్బాకలో పిల్లర్లకే పరిమితమైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు



7

అసలు నకిలీ ఎవరో?

• నకిలీ వైద్యుల గుట్టు రట్టయ్యేనా? • రోజురోజుకూ పెరుగుతున్న నకిలీ డాక్టర్ల సంఖ్య

• జిల్లాలో అనుమతులు లేకుండా ఆసుపత్రుల నిర్వహణ

• జిల్లా అంతటా కొనసాగుతున్న ప్రైవేటు ఆసుపత్రుల పరిశీలన





రెండు ఆసుపత్రులు సీజ్

ఆర్మూర్‌లో అర్హత లేని రెండు ఆసుపత్రులను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. ఆర్మూర్‌లో గత కొన్నేళ్లుగా అర్హత లేని వ్యక్తులు డాక్టర్లమంటూ నిర్వహిస్తున్న భారతి క్లీనిక్, ప్రియాంక క్లీనిక్‌లను వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి రాజశ్రీ సీజ్ చేశారు.

ఆర్మూర్‌లో ఆసుప్రతిని సీజ్ చేస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నకిలీ డాక్టర్ల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అర్హత లేకున్నా వైద్యులుగా చెలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఘటనలు జిల్లాలో అనేకచోట్ల జరుగుతున్నాయి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం గతంలో నిర్వహించిన తనిఖీలలో అనేకమంది నకిలీ వైద్యులు ఉన్నట్లు నివేదికలు ఇచ్చారు. ఇటీవల కామారెడ్డిలోనూ ఓ నకిలీ డాక్టర్ నర్సింగ్ హోమ్‌ను నిర్వహించిన వ్యవహారం బయటకు వచ్చింది. అది మరువక ముందే గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలో ఇద్దరు నకిలీ వైద్యులపై కేసులు నమోదయ్యాయి. దీంతో అసలు డాక్టర్లు ఎవరో నకిలీ డాక్టర్లు ఎవరో తెలుసుకోలేక రోగులు ఆందోళన చెందుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ నిబంధనల ప్రకారం ఎంబీబీఎస్, ఎండీ వైద్యవిద్యను పూర్తిచేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతనే వైద్య వృత్తిని ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ అవేమీ పట్టనట్లు కొంత మంది నకిలీ సర్టిఫికెట్ల ద్వారా ఎలాంటి రిజిస్ట్రేషన్, మెడికల్ కౌన్సిల్ నుంచి గుర్తింపు లేకుండానే యథేచ్ఛగా ఆసుపత్రులను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లాలో అదే దారిలో ఆర్‌ఎంపీ, పీఎంపీలు సైతం నకిలీ సర్టిఫికెట్లతో గతంలో ఆసుపత్రులలో చేసిన అనుభవంతో గ్రామాలలో వచ్చిరాని వైద్యం చేస్తున్నారు.

జిల్లాలో 356 ప్రైవేటు ఆసుపత్రులు

జిల్లాలో 356 ప్రైవేటు ఆసుపత్రులు ఇప్పటి వరకు వైద్య ఆరోగ్య శాఖ గుర్తింపు కలిగి ఉండగా, 202 డయాగ్నోటిక్ సెంటర్లు, 26 ఎక్స్‌రే సెంటర్లు అనుమతి కలిగి ఉన్నాయి. అనుమతి లేకుండా, నిబంధనలు పాటించకుండా అనేక ఆసుపత్రులు, డయాగ్నోటిక్ సెంటర్లు, ల్యాబ్‌లు జిల్లాలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు నిర్వహిస్తోంది. దీంతో అసలు డాక్టర్లు, నకిలీ డాక్టర్ల వ్యవహారంతో పాటు అనుమతులు ఉన్న, అనుమతులు లేని ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్ల గుట్టు రట్టు అవుతుందో ఏమో చూడాలి.

అనుమతులు లేని ఆసుపత్రులు ఎన్నో..

జిల్లావ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆసుపత్రులు 356 ఉండగా.. అనేక ప్రైవేటు ఆసుపత్రులు ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా రిజిస్ట్రేషన్ చేసుకోని వందకు పైనే ఉన్నాయి. రెన్యూవల్ గడువు ముగిసినవి ఐదు ఆసుపత్రులు ఉండగా అవి ఇంకా రెన్యూవల్ చేసుకోలేదు. కొత్తగా ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటు చేయాలంటే వైద్యఆరోగ్య శాఖ అనుమతి తప్పనిసరి తీసుకోవాల్సి ఉంటుంది. ఆసుపత్రి పేరుతో రిజిస్ట్రేషన్, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ధరల పట్టిక బోర్డులు, ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి, బయోమెడికల్ వేస్టేజ్‌మేనేజ్‌మెంట్ సర్టిఫికెట్, అర్హులైన వైద్యుల జాబితా, స్టాఫ్ నర్సుల జాబితా, పారా మెడికల్ సిబ్బంది జాబితాను వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. కానీ ఇవేమి లేకుండానే రాజకీయ నేతల అండదండలతో జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఆసుపత్రులను ప్రారంభిస్తున్నారు.

అర్హత లేకున్నా వైద్యం

జిల్లాలోని అనేక ప్రైవేటు ఆసుపత్రులలో అర్హతలు లేకుండా డాక్టర్లతో సంబంధం లేకుండా రోగులకు సంబంధించిన ప్రిస్కిప్షన్‌లు రాస్తున్నారు. సీనియర్ నర్సులు, కంపౌండర్లు డాక్టర్లు రెగ్యూలర్‌గా రాసే మందులను డాక్టర్లు అందుబాటులో లేనప్పుడు రోగులకు చీటీలు రాసి పంపుతున్నారు. ఇటీవల నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రితోపాటు కంటి ఆసుపత్రిలో వైద్యులు లేకుండానే నర్సులు వైద్యం చేయడం వివాదాస్పదమైంది. ఇలా అనేక చోట్ల వైద్యులు లేని సమయాల్లో నర్సులు, కంపౌండర్లు తమకు వచ్చిన వైద్యాన్ని ప్రజలపై రుద్దుతున్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలదే హవా

జిల్లాలో అనేక ప్రైవేటు ఆసుపత్రులలో ఆర్‌ఎంపీలు, పీఎంపీలతో నడుస్తున్నాయి. గ్రామీ ణ ప్రాంతాల్లో ఉన్న రోగులను జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లోని బడా కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించినందు కు బిల్లులలో పర్సంటేజీలను పొందుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు సైతం ఆర్‌ఎంపీలు, పీఎంపీల మీదనే ఆధారపడి వారికి నచ్చినట్లుగా కమీషన్లు ఇస్తూ వారి వ్యాపారాన్ని దర్జాగా నిర్వహిస్తున్నారు. కొన్ని ఆసుపత్రులు అయితే రోగికి సం బంధించిన ఆసుపత్రి బిల్లు మొత్తం ఆర్‌ఎం పీలకు చెల్లిస్తూ కేవలం మెడికల్ బిల్లులు, ఇతరత్ర బిల్లులను మాత్రమే ఆసుప త్రులు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని గత 2నెలల క్రితం ఏర్పాటైన రెండు పెద్ద ఆసుపత్రులు ఆర్‌ఎంపీలు, పీఎం పీలకు కమీషన్లు ఇస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. లక్ష లాది రూపాయల బిల్లులు వసూలు చేస్తూ అమాయకపు ప్రజ లను ఇబ్బందులకు గురిచేస్తూ వారు మాత్రం దర్జాగా ధనార్జనే ధ్యేయంగా దోపిడీకి పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా వైద్యఆరోగ్యశాఖ అధికారులు మాత్రం ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకుకోకపోవడంపై విమర్శలకు తావిస్తోంది.

త్వరలో నివేదిక

• రాజశ్రీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో ప్రస్తుతం తనిఖీలు జరుగుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల వివరాలు, అందులో పనిచేస్తున్న వైద్యుల వివరాలు తెలుస్తాయి. తనిఖీలలో అర్హత లేని డాక్టర్లను నియమించుకొని వైద్యం చేయించుకుంటున్న ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటాం. ఆర్‌ఎంపీలు, పీఎంపీల క్లీనిక్‌లను, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోటిక్ సెంటర్లను కూడా తనిఖీలు చేసి అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటాం.

విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు పనులు



జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న జిల్లా విద్యుత్ అధికారి

మోస్రా,మే20(ఆంధ్రజ్యోతి): చందూర్, మోస్రా మండలాల్లో విద్యుత్ సదుపాయం అంతరాయం కలగకుండా తగిన పనులను ప్రారంభించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయం విద్యుత్ సరఫరా కొరకు అదే విధంగా విద్యుత్ అంతరాయాలన తగ్గించడానికి చందూర్ సెక్షన్ పరిధిలోని చింతకుంట సబ్‌స్టేషన్‌లో నూతనంగా 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ 33కేవీ మోస్రా ఫీడర్ నుంచి చింతకుంట సబ్‌స్టేషన్‌కు అదనముగా లైన్ ఏర్పాటు చేసి ఈరోజు రవీందర్, సూపరిండెంట్ ఇంజనీర్ నిజామాబాద్ చేత చార్జ్ చేయబడినది, పై అదనపు 33కేవీ లైన్ చార్జ్ చేయడం ద్వారా రెండు 33కేవీ మోస్రా ఫీడర్ లేదా 33కేవీ ఊట్‌పల్లి ఫీడర్‌ల ద్వారా అన్ని కేటగిరిల వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా వెంటనే చేయడానికి చర్యలు తీసుకోబడినవి అని ఆయన తెలిపారు. అనంతరం మొదటి సారి మండల కేంద్రానికి వచ్చిన జిల్లా విద్యుత్ శాఖ అధికారిని పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొహ్మద్ ముక్తార్, డివిజనల్ ఇంజనీర్ బోధన్, కే.నగేష్ కుమార్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్, రుద్రూరు, గోపి ఏఈ, సంజీవ్ రెడ్డి, రిటైర్డ్ ఏడీఈ జగన్ మోహన్‌చారి, సీనియర్ లైన్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సహకారం, లైన్ ఇన్‌స్పెక్టర్, గంగాధర్, లైన్‌మెన్ చింతకుంట గ్రామపెద్దలు, వినియోగదారులు, చందూర్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఆర్మూర్ ఏసీపీ



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, మే20(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకొని వాహనాలు నడపాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెర్కిట్‌లోని సిటీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదే విధంగా ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాల వారు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.ఎంవీఐ వివేకానంద్‌రెడ్డి మాట్లాడుతూ వాహనదారుల నిర్లక్ష్యంతోనే అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నయన్నారు. ప్రమాద నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మోటార్ వాహన చట్టం, ట్రాఫిక్ రైల్స్‌పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాందేష్ శ్రీనివాస్, తులసి పట్వారి, విద్యప్రవీణ్ పవార్, జిందం నరహరి, విద్యగోపి కృష్ణ, గోనే శ్రీధర్, శ్రీకాంత్, ఖాందేష్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రెంజల్ మండలానికి ఎమ్మెల్యే రాక

రెంజల్,మే20(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్‌బిలోలి, కూనేపల్లి, కందకుర్తి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడానికి భూమిపూజ నిర్వహించడానికి ఎమ్మెల్యే విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ ఎదుట నిరసన

నవీపేట,మే20(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా పడిన నేపథ్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపులో భాగంగా వారు నవీపేట జీపీ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్, ఆంజనేయులు, పోశెట్టి, గంగాధర్, దేవేందర్ సింగ్, రాధ తదితరులున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు శిక్ష

● 16 మందికి జరిమానా

నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 21 మందికి డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించగా వారిని మార్నింగ్ కోర్టులో హాజరుపర్చగా రెండో క్లాస్ న్యాయాధికారి నూర్జహాన్ బేగం ఐదుగురికి జైలు శిక్ష, 16 మందికి జరిమానా విధించినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజావెంకటరెడ్డి తెలిపారు. సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించామని ఇందులో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపర్చామన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపరాదని ఖచ్చితంగా తమ వెంట వాహనాలకు సంబంధించిన పత్రాలను ఉంచుకోవాలని ఆయన తెలిపారు.

బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురికి జైలు

బోధన్‌రూరల్,మే20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రాత్రి సమయంలో సమయానికి మించి హోటల్ మరియు షాపులు తెరిపి ఉంచి నడపడంతో సదరు యాజమానులకు సోమవారం రోజున బోధన్ కోర్టు న్యాయమూర్తి శేషతల్ప సాయి ముందు హాజరుపర్చగా ఇద్దరు దాబా యాజమానులకు, ఇద్దరు ఫాస్ట్‌ఫుడ్ యాజమానులకు, నలుగురికి ఒకరోజు జైలుశిక్ష విధించడం జరిగిందన్నారు. తాగి వాహనాలు నడిపిన వ్యక్తికి ఒక రోజు జైలుశిక్ష విధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు నిర్దేశిత సమయం తర్వాత వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూసివేయాలని లేకపోతే చర్యలు తీసుకోబడతాయన్నారు.

గాంధీనగర్‌లో దొంగతనం



గాంధీనగర్‌లో దొంగలు సంచరిస్తున్నట్లు సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం

నవీపేట,మే20(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాంధీనగర్‌లో సోమవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. సుమారు 8మంది దొంగలు కరోనా సమయంలో వేసుకునే పీపీ కిట్లను ధరించి చేతులలో కత్తులు పట్టుకుని గ్రామంలో తిరిగారు. స్థానికంగా ఉన్న లోకిరెడ్డి సుదర్శన్‌రెడ్డికి చెందిన కిరాణ దుకాణం తలుపులు పగులగొట్టి అందులో ఉన్న కొంత నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. దొంగలు గ్రామంలో తిరిగినట్లు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో నమోదైంది. పెద్ద ఎత్తున దొంగల ముఠా గ్రామంలో సంచరించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే సంబంధిత దొంగల ముఠాను పట్టుకుని వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు పోలీసులను కోరారు.



ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజలో పాల్గొన్న సబ్ కలెక్టర్



చేపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీడీవో

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

బోధన్‌రూరల్,మే20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకతను నిర్ధారించేందుకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణతో కలిసి మంగళవారం పట్టణంలోని 14,15వార్డులతో పాటు పలు వార్డుల్లో సందర్శించారు. మంజూరైన ఇళ్లకు సంబంధించిన మార్కింగ్ ప్రక్రియను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఐదు లక్షలు మంజూరైన నగదు దశల వారిగా లబ్ధిదారుల కాతాల్లోకి జమ చేసే విధానాన్ని స్పష్టంగా వివరించారు. అవసరమైన పత్రాలు, విధి విధానాలు, ప్రతి దశలో ఉండే సమయం గురించి లబ్ధిదారులకు సమాచారం ఇచ్చారు. పథకం అమలులో వేగం పెంచడం లబ్ధిదారుల సందేహాలను నివృత్తి చేయడం, మార్కింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు పాషా మోయినోద్దీన్, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, దాము తదితరులున్నారు.

● సాలూర మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. స్వయంగా పేద ఇళ్లకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాలూర తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ పెద్దలు కేజీ గంగారాం, అల్లె రమేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

● చేపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలం చేపూర్‌లో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపీడీవో బ్రహ్మానందం భూమిపూజ నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, ఎంపీడీవో బ్రహ్మానందం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పొందిన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రామ్‌సన్,మాజీఎంపీటీసీగంగాధర్, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇందల్వాయిలో..

● పేదల కోసమే ఇందిరమ్మ గృహాలు

ఇందల్వాయి: ఇళ్లులేని నిరుపేదల కోసమే ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మొదలు పెట్టాలని ఎంపీడీవో అనంత్‌రావు అన్నారు. మండలంలోని నల్లవెల్లి గ్రామంలో 24మంది లబ్ధిదారులకు నియామక పత్రాలను మంగళవారం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నమూనా, కొలతలు సరిగ్గా ఉంటేనే బిల్లులు మంజూరు అవుతాయని కొలతలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్‌రావు, పంచాయతీకార్యదర్శి లావణ్య, వెంకట్‌రెడ్డి, గంగన్న, ఒడ్డె రాజు, దామ సుమన్, రాజన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్క్ అవుట్

పెర్కిట్ , మే20(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్‌లోని 1వార్డు, 14వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకులు మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, మున్సిపల్ కమీషనర్ రాజు, మాజీ కౌన్సిలర్లు రెహమాన్, ఇంతియాజ్, మురళి, వెంకట్‌రామ్‌రెడ్డి, ఉపేందర్, గిరి, మాజీ రవి, సాజిత్ పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ఎంఈవో



వేల్పూర్ ఎంఆర్‌సీలో మాట్లాడుతున్న ఎంఈవో రేణుక



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న దృశ్యం

వేల్పూర్ , మే20(ఆంధ్రజ్యోతి): శిక్షణలో నేర్చుకున్న మెలకువలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని ఎంఈవో రేణుక సూచించారు. వేల్పూర్ ఎంఆర్‌సీ కేంద్రంలో మంగళవారం ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఎంఈవో రేణుక ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విద్యార్థులకు మెరుగైన విద్యబోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎం రాజన్న, ఆర్‌పీఎస్ బాసిత్, మల్లేష్, అంజలి, సుభాషిని , సీఆర్‌ఎస్ కృష్ణమూర్తి, రూప్సీ, అనురాధ, మండలంలోని ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, ఎస్‌జీటీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రాములు ఉపాధ్యాయులను కోరారు. మండల కేంద్రంలో మంగళవారం నాడు ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఎంఈవో రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను విద్యావంతులుగా చేయడానికిక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను బాగా ఉపయోగిం చుకోవాలని సూచించారు. విద్యాబుద్ధులు నేర్పించడంలో ఉపాధ్యాయులుగా నేర్పరితనాన్ని ప్రదర్శించాలని ఎంఈవో కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోర్తాడ్:ఉపాధ్యాయులలో వృత్తి నైపుణ్యం పెంపుదలకు, విద్యార్థులలో భాషా నైపుణ్యం గణిత సంబంధిత మౌలిక అ భ్యాసన సామర్థ్యాల పెంపుదలకు ఈ శిక్షణ శిబిరం ఉపయోగపుతుందని మండల విద్యాధికారి సమ్మిరెడ్డి అన్నారు. మండల కేంద్రాలని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఈనెల 20 నుంచి 24 వరకు ఐదురోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఏంఈవో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలతో పా టు ఉపాధ్యాయులు కూడా పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్‌లు, పీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆలూర్:ఆలూర్ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృతిపరమైన శిక్షణను మంగళవారం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి ఎం. నరేందర్ ప్రారంభించారు. ఈ శిక్షణలో 35 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ఐదురోజుల నిర్వహించడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులలో విద్యాభివృద్ధికి తోడ్పాడాలని ఎంఈవో తెలిపారు.

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస సామర్థ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంఈవో స్వామి తెలిపారు. అలాగే విదాయ సంవత్సరం ప్రారంభమవుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను పెంచేందుకు బడిబాట ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య యొక్క అవశ్యకతను తెలియజేసి బడుల్లో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ శిక్షణలో ఎంఈవో స్వామి, ఉపాధ్యాయులు కాశీరాం, శేఖర్, రవీందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి:గన్నారం గ్రామంలో తెలంగాణ ప్రభు త్వం ఆదేశాల మేరకు ఈనెల 20 నుంచి 25 వరకు ఉపాధ్యాయ ఉచ్చం తర శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో శ్రీధర్ తెలిపా రు. ఈ శిక్షణలో భాగంగా నాణ్యమైన విద్యాబోధన, బడీడు పిల్లలను బడిలో చేర్పించ డం, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలన్న ఉద్దేశంతో ఐదు రోజుల పాటు అన్ని సబ్జె క్టులపైన శిక్షణ పొందిన రిసోర్స్‌పర్సన్‌లచే శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

కోటగిరి: ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సులభ పద్ధతులను అవలంబిస్తూ అర్థమయ్యే రీతిలో బోధించాలని పోతంగల్ ఎంఈవో శంకర్ సూచించారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్తంతర శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఎంఈవో శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంలో పట్టుసాధించేలా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. తరగతులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎంఈవో శ్రీనివాస్ రావు, రిసోర్స్‌పర్సన్ ఉదయ్ చందర్, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:మండలంలోని సుద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు వచ్చే విద్యాసంవత్సరం బోధించే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా విజ్ఞానశాస్త్రంలో శాస్త్రీయ అంశాలపై, చతుర్వేద ప్రక్రియ, భాషాపరమైన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యాలను పెంచుకోవాలని సాలూర మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష అన్నారు. మంగళవారం సాలూర మండల కేంద్రంలోని ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు సాలూర ప్రభుత్వ పాఠశాలలో ఐదు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ శ్రీదేవి, కృష్ణారెడ్డి, సాయిలు, మెర్లీన్ తదితరులున్నారు. ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు.

● బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల ఇందూర్ బీఈడీ కళాశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో బోధిస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం బాష బోధన సామర్థ్యాలు, సామర్థ్యాల సాధనకు వ్యూహలు, వ్యూహాల్లో ఏర్పడిన వైఫల్యాలకు కారణాల గురించి బోధన సవరణల గురించి రిసోర్స్‌పర్సన్‌ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆంగ్లంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న స మస్యలను ఏ విధంగా అధిగమించాలి. విద్యార్థులకు కేంద్రీకృతంగా, ఆహ్లాదజనకంగా బోధన ఏ విధంగా చేయాలో శిక్షణ ఇవ్వడం జరిగిందని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు. పరిసరాల విజ్ఞానంలో బోధన అభ్యాస సామర్థ్యాలు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయి పరిసరాల విజ్ఞానం యొక్క స్వభావం మొదలైన అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ వెంకటేశ్వర్లు, హన్మాండ్లు, పీరాజి, శ్రీకాంత్, సంజీవ్, శ్రీహరి, శ్రీధర్, సీఆర్‌పీలు విజయ్, యుసుఫ్, విజయ్, రేఖ, దేవానంద్‌లతో విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తరగతగదులలో బోధనభ్యాసన ప్రక్రియలు సమర్థవంతంగా నిర్వహింపబడాలంటే ఉపాధ్యాయులు శిక్షణలో నిత్యవిద్యార్థిగా నిరంతరం నేర్చుకుంటూ.. మారుతున్న పరిస్థిలకు అనుకూలంగా తరగతి గదులలో కృత్యం ద్వార విద్యాబోధన చేయాలని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి, కోర్స్ డైరెక్టర్ ఎన్. ఆంధ్రయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మౌలికభాష, గణిత,పరిసరాల విజ్ఞానంలో అభ్యాసన సామర్థ్యాల సాధనకొరకు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిక్షణ శిభిరాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుంటూ.. విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు మండల రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్, జి రవిందర్, వేణుగోపాల్, శంకర్ గౌడ్, ప్రసాద్, సంతోష్, అశోక్, ఎన్. మారుతి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



ఎల్‌వోసీని అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి , మే20(ఆంధ్రజ్యోతి):జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. నర్సు, బేగం, భాగ్య, వాణి, సుశీలకు కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, వినోద్, అక్బర్, రెహ్మత్‌అలీ పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి,పోతంగల్ మండలాల్లో పలువురు లబ్ధిదారులకు మంగళవారం సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను నాయకులు పంపిణీ చేశారు. కోటగిరి మండలంలో 13మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.5.67లక్షల, పోతంగల్ మండలంలో 21మందికి రూ.8.25లక్షల, రుద్రూరు మండలంలో 10మందికి రూ.3.01లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కోటగిరిలో 41మందికి, రుద్రూరులో ఏడుగురికి కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏజాజ్‌ఖాన్, పవన్, సిరాజ్, పాల్గొన్నారు.

పెద్దంగంటి ఎల్లమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



పూజలందుకుంటున్న దేవీ

భీమ్‌గల్‌రూరల్, మే20(ఆంధ్రజ్యోతి): మండలంలోని బడాభీమ్‌గల్ గ్రామంలో కప్పలవాగు పరివాహక ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఈ ఆలయానికి ప్రతి మంగళవారం, ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే ఆలయ న అర్చకులు ఎల్లమ్మతల్లికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లమ్మకు కల్లు సాకాతో బోనాలతో ఊరేగింపుగా వచ్చి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా గ్రామ కమిటి అధ్యక్షుడు కొట్టాల సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎల్‌వోసీ అందజేత

జక్రాన్‌పల్లి , మే20(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్తలూర్ గ్రామానికి చెందిన నాగపురం రాజమణికి మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఎల్‌వోసీని అందజేశారు. రాజమణి అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆసుపత్రి ఖర్చులకు రూ. 2లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, నాయకులు గంగాధర్, అభిలాష్, జలేందర్, లింబాద్రి, చిన్నారెడ్డి, హన్మాడ్లు పాల్గొన్నారు.

పిప్రిలో జీలుగ విత్తనాల పంపిణీ

ఆర్మూర్ రూరల్, మే 20(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం పిప్రి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 50 శాతం సబ్సిడీపై 30 కిలోల బస్తాను రూ.2137కు అందజేస్తున్నామన్నారు.రైతులు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో హన్మాండ్లు, ఏఈవో నిషికాంత్,మాజీసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీసిబ్బంది రైతులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

బాల్కొండ, మే20(ఆంధ్రజ్యోతి):బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతీ మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఒక్కోగ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కిసాన్ నగర్ గ్రామంలో జరిగిన కంటి వైద్య శిబిరంను జిల్లా అధ్యక్షుడు చాకు లింగం పరిశీలించారు. వైద్యశిబిరంలో రోగులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటివైద్య శిబిరంకు వచ్చిన వారికి పండ్లు, బిస్కెట్స్‌లను పంపిణీ చేశారు. అవసరమైన రోగులకు ఉచితంగా కంటి అద్దాలను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గోవధ చేపట్టడం చట్టరీత్యా నేరం

నవీపేట,మే20(ఆంధ్రజ్యోతి): గోవధచేపట్టడం చట్టరీత్యా నేరమని రాబోయే బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిజామాబాద్ నార్త్‌రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నవీపేట పోలీస్ స్టేషన్‌లో గ్రామానికి చెందిన ఇరువర్గాలకు చెందిన నాయకులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. గోవులను అక్రమంగా తరలించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, ఇరువర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల కళాశాలకు సిరికొండ విద్యార్థులు

సిరికొండ మే 20 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల కళాశాలకు నిర్వహించిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపించిన సిరికొండ విద్యా ర్థులు కళాశాలకు ఎంపికయ్యారు.వరంగల్ జిల్లా యాకూబ్‌పుర గిరిజన గురుకుల కళాశాలకు కెతావత్ శివ,కెతావత్ సిద్ధార్థ ఎంపిక కాగా, సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ గిరిజన కళాశాలకు బట్టు సాయి తేజా ఎంపికయ్యారు.వీరిని సత్యాశోధక్ ఎడ్యూకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.నర్సయ్య మెమోంటోలను అందజేసి అభినందించారు. ఉన్నత చ దువులు పట్టుదలతో చదువాలని నర్సయ్య కోరారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువడం వల్ల ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగా రెడ్డి, లింగం,రాజుగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

డిచ్‌పల్లిలో తహసీల్దార్‌కు స్వాగతం

డిచ్‌పల్లి,మే20 (ఆంధ్రజ్యోతి): ఏడాదిన్నర కాలం పాటు డిచ్‌పల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ప్రభాకర్ గత రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులు ఘనంగా సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ డిచ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో పాటు అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్‌వో శ్రీకాంత్, ఆర్ఐ లు సంతోష్, రఘు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

ఆర్మూర్‌టౌన్ , మే20(ఆంధ్రజ్యోతి):రైతులుపండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుంచి వెంటనే తరలించాలని బీజేపీ నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఇటీవల వర్షం కురిసిందని మరో రెండురోజుల పాటు వర్షాలున్నాయని అధికారులు సూచిస్తున్నా ధన్యాన్ని తరలించకపో వడం సోచనీయం అన్నారు.ధాన్యాన్ని తరలించని పక్షంలో రైతాంగం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపడుతుందన్నారు.తూకంవేసిన బస్తాలన్నింటి ని రైస్‌మిల్లులకు తరలించాలనిఅన్నారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గన్నారు.

టాన్స్‌ఫార్మర్ కాయిల్స్ చోరీ

బోధన్‌రూరల్,మే20(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని లంగ్డాపూర్ గ్రామ శివారులోని పంట పొలాల్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రైతు జాదవ్ మారుతి అనే రైతు పంట పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్ ఆయిల్‌ను దొంగతనం చేయడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. రైతు జాదవ్ మారుతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. సీసీ ఫుటేజీ ద్వారా అన్ని కోణాల్లో విచారణ చేపట్టి ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్ దొంగలను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

బాధితులకు మోబైల్‌ఫోన్‌ల అప్పగింత

ఆర్మూర్ టౌన్, మే20(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాధితులు పోగొట్టుకున్న సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు మంగళవారం సీఐ సత్యనారాయణ అందజేశారు. రాజనర్సయ్య, మహమ్మద్ సుల్తాన్, సురేష్, మోగుల, శ్రీధర్‌లకు వారివారి ఫోన్‌లను అందజేశారు.

విద్యుదాఘాతంలో గేదె మృతి

ఇందల్వాయి, మే 20 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన పైడిరవి అనే రైతుకు చెందిన గేదె సోమవారం విద్యుత్ ప్రమాదంలో చిక్కుకొని ప్రమాదవశాత్తు మరణించింది. స్మశాన వాటికలో నిర్మించిన పైకప్పు గాలివానలకు ఎగిరి ఖాళీ స్థలంలో గతంలో పడిపోయింది. ఆ పడిపోయిన రేకులను ఎవరూ పట్టించుకోలేదు. ఇటీవలే గేదె నీరు తాగడానికి అటువైపు వెళ్లగా ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగి కిందపడటంతో అటువైపు వెళ్తున్న గేదె విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ గౌడ్ విద్యుత్ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. దీంతో గేదె యజమానులు కన్నీరుమున్నీరు అయ్యారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన



ధర్పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవే..



దుబ్బాకలో పిల్లర్లకే పరిమితమైన నిర్మాణ పనులు

డబుల్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేదెన్నడో?

● ముందుకు సాగని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ ● దుబ్బాకలో పిల్లర్లకే పరిమితమైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

ధర్పల్లి, మే20 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు నేటికీ పంపిణీకి నోచుకోవడం లేదు. అయితే కొన్ని గ్రామాల్లో డబుల్‌బెడ్ రూంఇళ్లు పిల్లర్లకే పరిమితమయ్యాయి. అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం మండలంలో ముందుకు సాగలేదు. దీంతో ఇళ్ల పథకం నిరుపేద ఆశలను ఆవిరి చేశాయి. అయితే ఇందులో మండలకేంద్రంలో కొన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తయిన పంపిణీకి నోచుకోవడం లేదు. దీంతో నిరుపేదలు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆక్రమించుకొని ఉండేందుకు సమాయత్తం అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది డబుల్ బెడ్‌రూం ఇళ్లకు చేరుకొని పంపిణీ చేయకుండా ఇళ్లను ఆక్రమించుకోవడం చట్ట విరుద్ధమని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. పలుమార్లు నిరుపేదలు ఇళ్ల పంపిణీ చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం స్పందించడం లేదని లబ్ధిదారులు మండిపడుతున్నారు.

48 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండల కేంద్రంలో 48 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించారు. ఒక్కో ఇంటికి 4లక్షల చొప్పున కేటాయిస్తూ రూ.2కోట్ల 88లక్షలు వెచ్చించి నిర్మించారు. మండలంలోని దుబ్బాక గ్రామంలో సైతం 50 ఇళ్లు మంజూరు చేసి పిల్లర్లకే పరిమితం చేశారు. దుబ్బాక గ్రామంలో పిచ్చిమొక్కలతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా నిండిపోయాయి. మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిస్థితి గందరగోళంగా తయారైందని మండల ప్రజలు వాపోతున్నారు.

శిథిలావస్థకు చేరువలో..

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు పూర్తయ్యేలోపే శిథిలావస్థకు చేరుకోనేలా తయారయ్యాయి. డబుల్ బెడ్‌రూం ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయాయి. ఇళ్ల పంపిణీకి నోచుకోక వృథాగానే పడిఉన్నాయి. బీఆర్ఎస్ హయాంలో ఇళ్లను పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను గుర్తించే సమయంలో ఎన్నికలకోడ్ రావడంతో నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచిన పంపిణీ చేయడం లేదు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం, విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని నిరుపేదలు కోరుతున్నారు. దాదాపు 20లక్షల మేర ఖర్చు చేస్తే డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తిస్థాయిలో పంపిణీకి సిద్ధంగా ఉంటాయి. అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకునేవారే కరువయ్యారు. ప్రజాసంఘాల నాయకులు నిరుపేదలతో కలిసి పలుమార్లు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇళ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పంపిణీ చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికే గ్రామంలోని నిరుపేదలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ఇళ్లలోకి చొరబడి సామాగ్రిని భద్రపర్చుకున్న వారికి నచ్చచెప్పి రెవెన్యూ అధికారులు డబుల్ బెడ్‌రూం ఇళ్లను సీజ్ చేశారు. అనంతరం వాటికి తాళాలు వేశారు. వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్లులేని నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



నిరుపేదలను సముదాయిస్తున్న తహసీల్దార్ (ఫైల్)

నిరుపేదలను ఎంపిక చేయాలి

● రమేష్, ప్రజాసంఘాల నాయకుడు



మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి పంపిణీకి సిద్ధం చేయాలి. అర్హులైన నిరుపేదలను పారదర్శకంగా ఎంపిక చేసి వెంటనే వారికి కేటాయించాలి. ఇప్పటికే డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నాయి. శిథిలావస్థకు చేరుకోకముందే నిరుపేదలకు పంపిణీ చేయాలి. ఈ విషయాన్ని తహసీల్దార్‌కు విన్నవించాం.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

● మాలతి, తహసీల్దార్, ధర్పల్లి



డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించిన అనంతరం పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తాం. అర్హులైన వారి నుంచి ఇప్పటికే దరఖాస్తులను స్వీకరించాం. డ్రా సిస్టమ్‌లో ఇళ్లులేని నిరుపేదలను ఎంపిక చేస్తాం. ఉన్నతాధికారుల సమక్షంలో అర్హులైన నిరుపేదలను గుర్తించి పంపిణీ చేస్తాం. అప్పటి వరకు ఎవరూ ఇళ్లను ఆక్రమించవద్దు. చట్టాన్ని ఉల్లంఘించరాదు.

జర దేఖో!!



ఆస్పత్రి ముందు ధర్నా చేస్తున్న కార్మికులు (ఫైల్)

శ్రమజీవుల కష్టాన్ని గుర్తించేదెన్నడో?

● బాన్సువాడ ఆస్పత్రి కార్మికులకు సకాలంలో అందని వేతనాలు
● పనిచేసినా దక్కని ఫలితం ● భారమవుతున్న కుటుంబపోషణ
● వేతనాలు చెల్లించాలని కార్మికుల వేడుకోలు

బాన్సువాడ టౌన్, మే20 (ఆంధ్రజ్యోతి): కష్టాన్నే నమ్ముకుని జీవిస్తున్న శ్రమజీవులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వాలు మారుతున్నా వారి జీవితాల్లో ఎటువంటి మార్పు రావడం లేదు. కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడంతో వేతనాలు సకాలంలో అందక, బతుకు బండిని అనేక కష్టాల మధ్య లాగుతున్నారు. చేసిన కష్టానికి ఫలితం దక్కడం లేదని అసంఘటిత కార్మికులు ఆవేదన చెందుతున్నారు. బాన్సువాడ ఏరియాస్పత్రి, ఎంసీహెచ్ ఆస్పత్రులలో కార్మికులకు వేతనాలు సకాలంలో అందకపోవడంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం సత్వరమే ఆస్పత్రి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.

ఆస్పత్రులలో పనిచేసే కార్మికులు

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఎంసీహెచ్, ఏరియాస్పత్రిలలో మొత్తం 90 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అందులో శానిటేషన్, సెక్యూరిటీగార్డులు, పేషెంట్ కేర్‌లుగా ఉన్నారు. ప్రతీరోజు ఆస్పత్రిలో గేటు నుంచి మొదలుకొని పేషెంట్‌లను చూసుకునే వరకు ఈ కార్మికులు తమవంతుగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఇన్‌ఫెక్షన్స్ సోకకుండా శానిటేషన్ కార్మికులు ఎప్పటికపుడు ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారు. కానీ వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదని వాపోతున్నారు. ప్రతీనెల జీతాల కోసం ఎదురు చూడాలంటే ఇబ్బందిగా ఉందని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని వారు కోరుతున్నారు.

అందని వేతనాలు

బాన్సువాడ ఏరియాస్పత్రి, ఎంసీహెచ్‌లలో పని చేస్తున్న కార్మికులకు ఏజెన్సీ నిర్వాహకులు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కార్మికులకు ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వేతనాలు అందక కార్మికులు అవస్థలు పడుతున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు ఒక్కో కార్మికుడికి ప్రతీనెల 11వేల రూపాయల చొప్పున వేతనాలు చెల్లించాలి. అంటే 90 మంది కార్మికులకు కలిపి ప్రతీ నెల 9లక్షల 90వేల రూపాయలు చెల్లించాలి. కానీ నిర్వాహకులు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు మాత్రం ప్రతీనెల వేతనం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించింది. ఇళ్ల కిరాయి, కిరాణా, టీవీ బిల్లు ఇలా అన్నీ అవసరాలు కూడా వేతనాలపై ఆధారపడి ఉన్నాయి. వేతనాలు సకాలంలో అందక కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు తమకు ప్రతీనెల జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాం..

● రేణుక, శానిటేషన్ కార్మికురాలు



వేతనాలు సమయానికి అందడం లేదు. దీంతో మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. అప్పు చేద్దామనుకున్నా వేతనాలు ఎప్పుడు వస్తాయో, ఎపుడు అప్పులు తీరుస్తామో చెప్పలేకుండా ఉన్నాం. కుటుంబ పోషణ భారంగా మారుతోంది. అధికారులు స్పందించి ప్రతీనెల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి

● దుబాస్‌రాములు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



ఆస్పత్రి కార్మికులకు ఏజెన్సీ నిర్వాహకులకు వేతన బకాయిలు చెల్లించాలి. కార్మికులు ఆందోళన చేస్తేగాని సదరు ఏజెన్సీ నిర్వాహకుడు స్పందించడం లేదు. కార్మికులకు సకాలంలో వేతనాలు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి.



రెంజల్ ప్రభుత్వ ఆసుపత్రి

ప్రభుత్వ ఆస్పత్రులు.. ప్రసూతికి నిలయాలు

● రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెరుగుతున్న ప్రసవాల సంఖ్య
● ప్రైవేటుకు దీటుగా నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ వినయ్ కుమార్

రెంజల్, మే 20 (ఆంధ్రజ్యోతి): ఒకప్పు డు ప్రభుత్వ దవాఖానా అంటేనే గర్భిణీలు దూరంలో వెళ్లిపోయేవారు. అప్పు చేసి అయినా ప్రైవేట్ ఆసుపత్రిలో పురుడు పోసుకునేవారు. కడు పేదరికంలో ఉన్నా తల్లీబిడ్డా క్షేమం కోరి పట్టణాలకు పరుగులు తీసేవారు. సర్కారు ఆసుపత్రిలో వైద్యులు ఉన్నా కాన్పులు చేసేందుకు ఆసక్తి చూపేవారు కాదు. కానీ రోజులు పూర్తిగా మారిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందుతున్నాయి. ప్రభుత్వం, వైద్యులు పేదలకు మేమున్నామని భరోసా ఇస్తున్నారు. ప్రతీనెల పదుల సంఖ్యలో గర్భిణులకు వైద్యం అందిస్తూ పురుడు పోసి తల్లీబిడ్డలను క్షేమంగా ఇళ్లకు పంపుతూ భరోసా ఇస్తున్నారు.

● ప్రైవేటు దీటుగా సేవలు

రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారికి కూడా ఆసరాగా ఉంటోంది. సాధారణ వైద్య చికిత్సలతో పాటు ప్రసూతి భరోసా కల్పిస్తున్నారు ఇక్కడి వైద్యులు. ప్రసూతికి చేరేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మండల నలుమూలాల నుంచి గర్భిణులు వస్తున్నారని, ప్రైవేటుకు దీటుగా సేవలు అందుతున్నాయని స్థానిక ప్రజలు చెప్తున్నారు. ఆసుపత్రిలో ఆరు పడకల ఆసుపత్రి అయినా గర్భిణులకు మెరుగైన సేవలందిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచి వైద్యం కోసం నిజామాబాద్, హైదరాబాద్‌లకు వెళ్లేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆసుపత్రిలో తగిన వసతులు కల్పిస్తున్నారు.

సమిష్టి కృషితో మెరుగైన వైద్యం అందిస్తున్నాం

● డాక్టర్ వినయ్ కుమార్, పీహెచ్‌సీ వైద్యుడు

ఆసుపత్రికి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తు న్నాం. ఆసుపత్రిలో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని గర్భిణులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్యసేవలు అందిస్తున్నాం. 24గంటల పాటు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. సమిష్టి కృషితో ప్రజల వైద్యశాలగా ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నాం.

అయ్యా.. పింఛన్ అందించరూ!



సదరం సర్టిఫికెట్‌ను చూపుతున్న శ్రీనివాస్

నవీపేట,మే20 (ఆంధ్రజ్యోతి): అయ్యా.. పింఛన్ మంజూరు చేయండంటూ రెండు కాళ్లూ లేని ఓ దివ్యాంగుడు అధికారులను వేడుకుంటున్నాడు. మండలంలోని మద్దెపల్లికి చెందిన రాచువారి శ్రీనివాస్‌కు 35 ఏళ్లు. ఆరేళ్ల క్రితం మహారాష్ట్రలోని ధర్మాబాద్‌లో జరిగిన రోడ్డ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయ్యాడు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసి కుటుంబాన్ని పోషించుకునే శ్రీనివాస్ రెండు కాళ్లు కోల్పోవడంతో అతనికి కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రస్తుతం శ్రీనివాస్ భార్య సుమలత కూలీ పనిచేస్తూ భర్త, ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబానికి పెద్దదిక్కుగా మారింది. అయితే అధికారులు శ్రీనివాస్‌కు సదరం సర్టిఫికెట్ అందించినా అందులో అతని వయసు సున్నగా నమోదు చేశారు. శ్రీనివాస్ దివ్యాంగ పింఛన్ కోసం దరఖాస్తు చేసి ఆరేళ్లు గడుస్తున్నా నేటికీ మంజూరు కాలేదు. మంగళవారం గ్రామాన్ని సందర్శించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి తనకు దివ్యాంగుల పింఛన్ అందే విధంగా చూడాలని వేడుకున్నాడు.

పాడి రైతుకు ప్రోత్సాహం కరువు

● అటకెక్కిన పశుక్రాంతి పథకం ● జిల్లాలో కరువైపోతున్న స్వచ్ఛమైన పాలు
● మార్కెట్‌ను శాసిస్తున్న ప్యాకెట్ పాలు ● పల్లెల్లో కనుమరుగవుతున్న పాడి గేదెలు

ఆర్మూర్ రూరల్, మే 20: పాలల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. పిల్లలు, పెద్దల స్వచ్ఛమైన పాలు తాగి ఆరోగ్యంగా ఉంటారు. అయితే ఇందంతా గతం అని చెప్పుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. స్వచ్ఛమైన పాలు కరువై ఇంటింటా ప్యాకెట్ పాలే దర్శన మిస్తున్నాయి. కూలీల కొరతతో పాటు పాడి పశువులను పెంచే ఓపిక లేక గ్రామీణ ప్రాంతంలో రైతులు వీటికి దూరం అయ్యారు. పల్లెల్లో గేదెలు కనుమరుగవుతున్నాయి. గతంలో ప్రతీ గ్రామంలో వందల సంఖ్యలో ఉన్న పాడిపశువులు నేడు పదుల సంఖ్యలో ఉన్నాయంటే అతిశయోక్తికాదు. రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశువుల పెంపకంచేపట్టి అదనపు లాభాలు పొందేవారు. పాడి పశువులతో పాల విక్రయం ద్వారా ఆదాయంతో పాటు ఇంటిల్లిపాదికి శ్రేష్ఠమైన పాలు, పెరుగు లభిం చేది. అంతేగాకుండా వ్యవసాయ భూముల సారవంతానికి పశువుల పేడ సమృద్ధిగా లభించేది. గతంలో ప్రతీ ఇంటా పాడిపశువులు ఉండేవి. గ్రామాల్లో పాడిపశువులు కనుమరుగైతే ప్రజలు స్వచ్ఛమైన పాలకు పాడికి దూరం కావడమే కాకుండా పంటలకు పశువుల ఎరువు కొరత ఏర్పడుతోంది.

అటకెక్కిన పశుక్రాంతి పథకం

గత ప్రభుత్వాలు పాడి రైతుల జీవనోపాధి కల్పించేందుకు పశుక్రాంతి పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా పాడి పశువులు కొనుగోలుకు రుణాలు అందజేసి సబ్సిడీ ఇచ్చేవారు. దీనిద్వారా అనేక గ్రామాల్లో రైతులు మహిళలు పాడిపశువుల పెంపకం చేప ట్టి ఆర్థికాభివృద్ధి సాధించారు. గత కొన్నేళ్లుగా ఈ పథకం ముందుకు సాగడంలేదు. రైతులకు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడే చర్యలను చేపట్టకపోవడంతో రానురాను పాడి పశువుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ప్రజలు పాడికి దూరం కల్తీపాలకు దగ్గర అవుతున్నారు. జిల్లాలో కొన్నిప్రాంతాల్లో మాత్రమే పాడిపశువులు దర్శనమిస్తున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతాలలో సమీపంలో గ్రామాలలో మాత్రమే కొంత పాడి పశువులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో పశువులు మేయడానికి కావాల్సిన పచ్చిగడ్డి లభిస్తుండడంతో రైతులు పశువుల పెంపకంపై మక్కువ చూపుతున్నారు. ఇతర ప్రాంతాల్లో పాడి పశువులను పెంచే రైతులు ప్రత్యేకంగా పశుగ్రాసాన్ని పెంచడానికి కొంత భూమిని కేటాయించాల్సి వస్తోంది.

ప్రోత్సాహం అందించాలి

ప్రభుత్వం పాడి గేదెల పెంపకానికి రైతులకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది. పశువుల పెంపకం పాలఉత్పత్తుల తయారీపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఒక్క పాడి గేదెతో కుటుంబం ఎంతో జీవనోపాధి పొందుతుంది. గేదెలు కలిగిఉన్న కుటుంబాలలో యువత పాడిపరిశ్రమపై ఆసక్తి పెంచుకుని డెయిరీ ఫారాలు ఏర్పాటుచేసుకొని ఉపాధి పొందే అవకాశం ఉంది.

తగ్గుతున్న పశు సంపద

గ్రామ గ్రామానా పాల ప్యాకెట్లు సరఫరా అవుతున్నాయి. గతంలో పోల్చితే గ్రామాలలో గేదెలు కనుమరుగవుతు న్నాయి. ఆర్మూర్ ప్రాంతాల్లో చాలా గ్రామాలలో కొన్నేళ్ల క్రితం వరకు వందల సంఖ్యలో పాడి పశువులు, నేడు వాటి సంఖ్య రెండంకెలకు మించకపోవడం శోచనీయం. పశు సంవర్ధకశాఖ అధికారులు ప్రభుత్వం ఈ విషయం దృష్టి సారించాలి. పాడి ఉన్న ఇంట సిరి ఉంటుందని నానుడి ఉంది. పాడి గేదెలు ఉన్న ఇంట్లో ఇంటిల్లిపాది ఉదయం నుంచి ఏదో ఒక పనిచేయడంతో ఆర్థికంగా ఎదగడడంతోపాటు స్వచ్ఛమైన పాలు, పెరుగు లభిస్తుంది.



మేతకు వెళ్తున్న గేదెలు



ట్రాక్టర్‌పై తరలిస్తున్న పశుగ్రాసం



డెయిరీలో పాడి గేదెలు

తీవ్రమవుతున్న పశుగ్రాసం కొరత

గ్రామాల్లో పాడి పశువులు తగ్గిపోవడానికి పశుగ్రాసం కొరత కూడా కారణమని చెప్పవచ్చు. గతంలో పంటల సాగు విస్తీర్ణం తక్కువగా ఉండి కంచెలు, బంజారు భూములు ఎక్కువ విస్తీర్ణంలోనే ఉండేవి. దీంతో పశువుల మేతకు కొరత ఉండేది కాదు. భూముల ధరలు పెరిగి సాగు నీరు అందుబాటులో ఉండడంతో భూమి పూర్తిస్థాయిలో పంటల సాగుతో ఉంటుంది. అంతేకాకుండా గతంలో వరిపొలాలను కూలీలచే కోయించేవారు. దీంతో పశుగ్రాసం (ఎండుగడ్డి) దండిగ లభించేంది. ప్రస్తుతం వరి పొలాలను హార్వేస్టర్ సహాయంతో కోయడం వల్ల గడ్డి అధిక భాగం చేతికి రాకుండా పోతోంది. దీంతో వరిగడ్డి కొరత ఏర్పడుతుంది.

డెయిరీ ఫారాల ఏర్పాటుపై యువత ఆసక్తి

గ్రామాల్లో రైతులు వ్యక్తిగతంగా పాడి గేదెల పెంపకం మానుకుంటున్నా కొన్ని గ్రామాల్లో యువకులు డెయిరీ ఫారాలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారు. వీరికి ప్రభుత్వం సబ్సిడీపై పాడి గేదెలు అందజేసి కృత్రిమ గర్భదారణపై అవగాహన కల్పిస్తే అధిక పాలదిగుబడి సాధించే అవకాశం ఉంది. దీని ద్వారా యువకులకు లాభాలు రావడమే కాకుండా ఇతరులకు స్ఫూర్తినిచ్చినవారవుతారు.

అనుమతి లేని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

● పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్


మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో విద్యాశాఖ అనుమతులు లేకుండా అడ్మిషన్‌లు చేపడుతున్న ప్రైవేట్ స్కూళ్లపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో కోటగల్లి నీలం రామ చంద్రయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సీబీఎస్ఈ సిలబస్ పేరుతో బిల్డింగ్ పూర్తి కాకముందే శ్రీ చైతన్య విద్యా సంస్థలు అడ్మిషన్లు చేపడుతున్నారని, ఇతర ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తోకల పేర్లు పెట్టుకొని రోబోటిక్స్ ఏసీ క్లాస్ రూమ్స్, రాయితీల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. కొన్ని పేరు పొందిన ప్రైవేట్ స్కూల్స్ డొనేషన్లు సైతం వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పైన ఉందన్నారు. ముందస్తుగా పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థులను ఒత్తిడి గురి చేస్తున్నారని సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు మనోజ్, నగర సాయి కిరణ్, ప్రవేష్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో హుండీ లెక్కింపు


గోల్ హనుమాన్ హుండీ లెక్కిస్తున్న భక్తులు

నిజామాబాద్‌కల్చరల్, మే 20 (ఆంధ్రజ్యోతి):దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని గోల్‌హనుమాన్ దేవాలయంలో మంగళవారం హుండీ లెక్కి ంచారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు కమల పర్యవేక్షణలో నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ.21వేల 897 ఆదాయం సమ కూరింది. ఆదాయంలో రూ.15వేల 460నోట్ల రూపంలో రాగా రూ.6437 నాణెల రూపంలో ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి కార్యనిర్వాహణ అధికారి శ్రీరాం రవీందర్‌గుప్త, ఆలయ అర్చకులు జయరాజ్ జోషి, జూనియర్ అసిస్టెంట్ అంజనేయులు, గంగారెడ్డి, బాల్‌రెడ్డి, బండారి నరేష్, విష్ణుసహస్రనామ పారాయణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

● సంతోషీసాయి ఆలయంలో హుండీ లెక్కింపు...

నగరంలోని హమాల్‌వాడిలోగల దేవాదాయ ధర్మాదాయ శాఖ సంతోషీసాయి ఆలయ హుండీని లెక్కించారు. హుండీలో 17వేల 756 రూపాయలు ఆదాయం సమకూరినట్లు పరిశీలకురాలు కమల తెలిపారు. నోట్ల రూపంలో రూ.15వేల 370 ఆదాయం రాగా రూ.2,386 నాణెల రూపంలో ఆదాయం సమకూరినట్లు తెలిపారు. మిశ్రమ బంగారం 005 గ్రాముల 500 మిల్లీగ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం రవీందర్‌గుప్త, ఆలయ అర్చకులు కృష్ణమాచార్య, రికార్డ్ అసిస్టెంట్ గాయత్రీ, శ్రీనివాస్, చక్రి, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ మేళా

నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి):జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 22న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు వైఎస్‌కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఆక్సిల్ ఫుడ్ ప్రైయివేట్ లిమిటెడ్ కంపెనీలు నిర్వహిస్తున్నాయని వెల్డర్స్, ఫిట్టర్లు, గ్రైండర్, గ్యాస్ కట్టర్, కెమిస్ట్ ఉద్యోగాల కోసం నియామకాలు నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఐటిఐ, వెల్డర్, ఫిట్టర్, మెకానిక్, డిప్లొమా, బీఎస్సీ కెమిస్ట్రీ, అర్హత కలిగిన వారు ఈ జాబ్‌మేళాకు అర్హులన్నారు. ఎంపికైన వారు జిల్లాలోని నందిపేట, బొల్లారం, హైదరాబాద్, విశాఖపట్నంలలో పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం శివాజీ నగర్, నిజామాబాదులో ఈనెల 22న ఉదయం 10.30ల నుంచి మధ్యాహ్నంలోపు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 9948748428, 6305743423 నెంబర్లను సంప్రదించాలని అభ్యర్థులు తమ వెంట బయోడేటా,ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, ఫోటోలు తీసుకురావాలని ఆయన కోరారు.

ఇందల్వాయిలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ఇందల్వాయి, మే 20 (ఆంధ్రజ్యోతి):మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో ఈనెల 22న ఉదయం 10.30లకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ అల్జాపూర్ రమేష్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ టీజీఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ హాజరవుతున్నారని అన్నారు. ఇందల్వాయి మండలంలోని ఆయా గ్రామ ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే ఏవైనా సమస్యలు ఉంటే ఈ సమావేశంలో అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.

బాడ్సిలో షెడ్డు దగ్ధం

మోపాల్, మే 20 (ఆంధ్రజ్యోతి): మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాడ్సిలో శశాంక్‌రెడ్డికి చెందిన షెడ్డును గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి తగలబెట్టారు. షెడ్డులో ఉన్న శశాంక్‌రెడ్డి తండ్రి విగ్రహాన్ని కూడా స్వల్పంగా ధ్వంసం చేశారు. ఈ విషయంపై శశాంక్‌రెడ్డి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై యాదగిరి సమక్షంలో డాగ్‌స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. నింధితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. షెడ్డును, తన తండ్రి విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి పూనుకున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని శశాంక్‌రెడ్డి పోలీసులను కోరారు. శశాంక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి తెలిపారు. నింధితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని భరోసా ఇచ్చారు. శశాంక్‌రెడ్డి బీజేపీ నాయకుడు ఇటీవల అతని భార్య కూడా సర్పంచ్‌గా కొనసాగారు.

దళితరత్న అవార్డు అందజేత


అవార్డును సోమనాథ్‌కు అందజేస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి,మే20 (ఆంధ్రజ్యోతి):డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం, బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవా లను పుర స్కరించుకొని 2025 కమిటీ చైర్మన్ ఇటుక రాజు నాయకత్వంలో నిజామా బాద్ జిల్లా డిచ్‌పల్లి మండ లంలోని ధర్మారం (బి) గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎడవల్లి సోమ నాథ్‌కు దళితుల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషిచేస్తు న్నందుకు దళితరత్న అ వార్డును అందజేస్తు న్నట్లు చైర్మన్ తెలిపారు.ఈసందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్, జగ్జీ వన్‌రాం అడుగుజాడల్లో నడుస్తూ అనగారిన ప్రజల సేవలు చేస్తూ ముందుంటానని సోమ నాథ్ పేర్కొన్నారు. అవార్డు అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈఅవార్డు సికింద్రాబాద్ లోనిక్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో అందజేశారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

● నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్‌రూరల్, మే 20 (ఆంధ్రజ్యోతి):మహిళలను కోటీశ్వరు లను చేయడమే ప్రభుత్వ ధ్యేయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆయన తన కార్యాలయంలో మంగళవారం రూరల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెండు పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్ని మండలాల పరిధిలోని 208 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించామన్నారు. నిజామాబాద్ రూరల్‌లో 29 మందికి, మోపాల్ 25 మందికి, డిచ్‌పల్లి 70, ఇందల్వాయి 15, జక్రాన్‌పల్లి 50, సిరికొండలో 19 మందికి పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం పథకా లను అమలు చేయడంతో పాటు నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఇందిరమ్మ పథకం కింద నిజా మాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో మొదటి విడత కింద 3200 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. అందరూ ఇళ్లు నిర్మించుకునే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే బేస్‌మెంట్ నిర్మించుకున్న వారికి లక్ష రూపాయల వరకు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశామన్నారు. మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఇందిరమ్మ శక్తి క్యాంటీన్‌లను నిర్వహించే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్నవారికి రుణాలను అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరుమీదనే మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, చిన్నారెడ్డి, నవీన్‌గౌడ్, రవి, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

351 మంది డిగ్రీ పరీక్షలకు గైర్హాజరు

డిచ్‌పల్లి,మే 20(ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ సెమిస్టర్ పరీక్షలకు మంగళవారం 351 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆడిట్‌సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించాలి

కమ్మర్‌పల్లి, మే 20 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న మ హాత్మగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలకు ఎలాంటి కొలతలు లేకుండా 200 రోజుల పని కల్పించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి రాజేశ్వర్, టి బాలకిన్, సాయిలు ఉపాది కూలీలు పాల్గొన్నారు.

పాత పగలతో యువకుడిపై బ్లేడ్‌తో దాడి


సాయికుమార్

నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి):పాత పగల నేపథ్యంలో ఒక యువకుడిపై మరో యువకుడు బ్లేడ్‌తో దాడి చేసిన ఘటన మంగళవారం ఉదయం నగరంలో చోటు చేసుకుంది. వినాయక్‌నగర్‌కు చెందిన సాయికు మార్ తన స్నేహితుడు శివ బర్త్‌డే పార్టీ అనంతరం ఉదయం 3గంటల ప్రాంతంలో బోధన్ బస్టాండ్ వద్దగల మైఫిల్ హోటల్ వద్ద స్నేహితులతో కలిసి టీ తాగేందుకు వెళ్లగా అక్కడే ఉన్న స్నేహితుడు సాయినాథ్ పలుక రించి పక్కకు వెళ్లి మాట్లాడుకుందామని సాయికుమార్‌ను పిలిచి గతంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా జరిగినగొడవను దృష్టిలో పెట్టుకొని బ్లేడ్ తో గొంతుపై దాడిచేశాడు.బ్లేడ్‌తో గొంతుపై చంపాలనే ఉద్దేశ్యంతో దాడి నట్లు గాయపడిన సాయికుమార్ ఒకటోటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు సాయి కుమార్‌ను ప్రభుత్వఆసుపత్రికి తరలించి చికి త్స చేయిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటోటౌన్ ఎస్‌హెచ్‌వో తెలిపారు.

కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల నిరసన


సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాలు


నగరంలో నిరసన తెలుపుతున్న కార్మిక సంఘ నాయకులు

నిజామాబాద్ కల్చరల్, మే 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రెస్‌క్లబ్ నుంచి నిరసన ర్యాలీ బయలుదేరి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది.ఎన్టీఆర్‌చౌరస్తా వద్ద కార్మికులు పెద్దఎత్తున మానవహారం చేసికార్మికుల ఐక్యతను చాటుకున్నారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాప్రధానకార్యదర్శి ఓమయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, టీయూసీఐ జిల్లా నాయకుడు వనమాలకృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లాఅధ్యక్షుడు భూమయ్యలు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గం 105 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి యజమానులకు అనుకూలంగా 4లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించు కోవాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం చట్టాలతో సంకెళ్లు వేస్తుందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేల పెంచాలని, కనీస పెన్షన్ 9వేలకు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, థర్డ్ పార్టీ విధానాలను రద్దు చేసి అందరిని రెగ్యూలర్ చేయాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పులో భాగంగా సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయకపోవడంతో పాటు నిత్యవసర ధరలను, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతుందని అన్నారు. సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులు, గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జూలై 8వ తేదీ వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, రాజన్న, దేవేందర్, తిరుపతి స్వరూప, రాములు, నరేందర్, శివకుమార్, మల్లికార్జున్, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విదానాలను వ్యతిరేకంగా మంగళవారం ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు బాబురావు, కుతాడి ఎల్లయ్య, సూర్య శివాజీ, ముత్తెన్న, ఖాజా, సుధాకర్, వెంకటేశ్, ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి దాసు, సాయిలు, బాలయ్య, అరవింద్, లక్ష్మణ్‌పాల్గొన్నారు.

వర్ని: కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం వర్నిలో గ్రామ పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీపీ యూనియన్ మండల అధ్యక్షుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి లింగం, మారయ్య, పోశెట్టి, వీరయ్య, బుజ్జి పాల్గొన్నారు.

● రుద్రూరులో కార్మికుల వినూత్న నిరసన

కోటగిరి,మే20(ఆంధ్రజ్యోతి): కార్మికులు తమ సమస్యలను పట్టించుకుని పరిష్కరించాలని ఎన్నిసార్లు పలు పద్దతుల్లో నిరసన తెలిపిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా సహయ కార్యదర్శి నన్నేసాబ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రఫీక్, నాయకులు రవీందర్, గంగాధర్, ఖాజా, ఉమా, విజయ, ఫర్హానా, భూమవ్వ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: దేశ కార్మిక ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తే పాలకులకు తగిన గుణపాఠం చెబుతారని కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధిక ధరలను నియంత్రిస్తామని కార్మికులను ఆదుకుంటామని మాయమాటలు చెప్పి కార్మికుల శ్రమ దోడిపిని చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైన ఇటువంటి చర్యలను వెంటనే కేంద్ర ఉపసహరించుకుని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మల్లేష్, శంకర్ గౌడ్, హన్మాండ్లు, నాగేశ్వర్‌రావు,బుజ్జి, స్వామి,సాయిలు, శ్రీను, లక్ష్మీబాయి. లాలయ్య, స్వామి, సుమన్, గోపి, గౌస్‌లతో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత


కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మే 20 (ఆంధ్రజ్యోతి):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఫీజులు పెంచడాన్ని ఖండిస్తూ వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ కన్వీనర్ ఖైరి శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పలుమార్లు మోసం చేస్తూ వస్తుందని ఇప్పటికే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాక ఎందరో విద్యార్థులు చదువుకు దూరమైనటువంటి పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఇంకా ఫీజులను పెంచుతూ పేద విద్యార్థులను చదువుకోకుండా చేస్తున్నటువంటి వైఖరిని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సోషల్ మీడి యా కన్వీనర్ సునీల్, నగర కార్యదర్శి బాలకృష్ణ, యోగేష్, సిద్దు, హేమంత్, రంజిత్, దుర్గాదాస్, రాజకుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిని తీవ్రంగా గాయపరిచిన కేసులో ఒకరికి రెండేళ్ల జైలుశిక్ష

నిజామాబాద్‌లీగల్, మే 20 (ఆంధ్రజ్యోతి):ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన కేసులో కర్రెమొల్ల సురేష్‌కు రెండు సంవత్సరాల సాధారణ జైలుశిక్ష విధిస్తూ నిజామాబాద్ రెండో అదనపు ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ న్యాయాధికారి పమూజుల శ్రీనివాస్ రావు మంగళవారం తీర్పు వెలువరించారు.వివరాలు నిజామాబాద్ రైల్వేస్టేషన్ కార్యాలయం లో గ్యాంగ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న శేక్ అహ్మద్ హుస్సేన్ తనరోజు పనిలో భాగంగా జనవరి నగర శివారులో గల ఇందూర్ కేన్సర్ ఆసుపత్రికి దగ్గరలో రైల్వేట్రాక్‌పై జెండా పాతి పనిచేస్తున్నాడు. ఇతనికి దూరంగా మరొక గ్యాంగ్‌మెన్ సురేష్ పనిచేస్తూ తనకు జెండా అవసరం ఉన్నదని,కావాలని బలవంతం చేయసాగాడు. ఒకటే జెండా ఉన్నదని అది పనిలో భాగంగా రైల్వే ట్రాక్‌పై పాతి ఉంచానని తెలిపారు. ఇంత చెప్పిన వినని సురేష్ భూతు మాటలు తిడుతు బెదిరించాడు.ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పని చేసుకొనివ్వమని హుస్సేన్ కోరాడు. తన దగ్గర ఉన్న ఐరన్ సుత్తెతో హుస్సేన్ ముఖంపై బలంగా కొట్టి తీవ్రంగా గాయపరచాడు.నిజామాబాద్ రూరల్ పోలీసుల తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భూసారపు రాజేష్‌గౌడ్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు కోర్టు నేరన్యాయ విచారణలో ముద్దాయి సురేష్‌పై నేర అభియోగాలు నిరూపితం అయినందున ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ ప్రకారం నేరానికి గాను రెండు సంవత్సరాల సాధారణ జైలుశిక్ష తో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు రోజుల జైలుశిక్ష అనుభవించాలని న్యాయాధికారి శ్రీనివాసరావు తమ తీర్పులో పేర్కొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

నిజామాబాద్ అర్బన్,మే 20 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వినాయక్‌నగర్ ప్రాంతంలో దో మల చంద్రకళ (55) అనే మహిళ ఉరేసు కొని ఆత్మహత్య చేసుకుంది. గత కొద్దిరోజు లు గా మానసిక సమస్యలతో అనేక ఆసుప త్రుల లో చికిత్స పొందినప్ప టికీ ఇబ్బందులు పడు తుండగా మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాత్ రూమ్ లో చీరతో ఉరివే సుకొని మృతి చెందినట్లు నాల్గవటౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. భర్త ధర్మాజి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చే సుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఆయన తెలిపారు.

ఒన్నాజీపేటలో చోరీ

● 7 తులాల బంగారం, 3లక్షల నగదు..
12 తులాల వెండి ఆభరణాలు అపహరణ


ధర్పల్లిలో సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

ధర్పల్లి, మే 20 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఒన్నాజిపేట గ్రామంలో భారీ చోరీ జరిగింది. వేసవికాలం కావడంతో స్లాబ్‌పై నిద్రిస్తున్న కుటుంబ సభ్యులకు తెలియకుండానే దొంగలు ఇంట్లో చొరబడి బంగారం, నగదు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. దీనికి సంబంధించిన వివరాలు ఎస్సై రామకృష్ణ తెలిపారు. గ్రామానికి చెందిన టొంతగొళ్ల గంగారాం సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి స్లాబ్‌పై పడుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు నిద్రలేచి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచే ఉన్నాయి. ఇంట్లోకి ప్రవేశించి చూడగా ఇంట్లోగల బీరువాలో ఉన్న 7తులాల బంగారం, 12తులాల వెండి ఆభరణాలు, 3లక్షల నగదు అపహరణకు గురయ్యాయి. ఈ మేరకు బాధితుడు ధర్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మండల ప్రజలు వేసవి కాలం కావడంతో డాబాపై నిద్రిస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో యువకులు గస్తీ తిరగాలని అయన సూచించారు. దొంగతనాల నివారణకు మండల ప్రజలు సహకరించాలన్నారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని అన్నారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.130	రూ.240	రూ. 260
వెన్‌కాబ్(కిలో)	: రూ.140	రూ.250	రూ. 270

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.95,700	రూ.88,300	రూ.1005

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (10.10)
సింగిల్ (1.40, 7.55)
మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (4.25, 10.40)
స్క్రీన్-2 : శుభం (11.25)
: లవ్‌లీ (2.05)
: సింగిల్ (4.35, 10.50)
: మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (7.20)
స్క్రీన్-3 : లెవన్ (10.40)
: యమదొంగ (1.35)
: 23 (5.15)
: శుభం (8.05)
: ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (10.45)
స్క్రీన్-4 : ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ (తెలుగు) (11.20, 1.50)
: హిట్-3 (4.20, 10.05)
: ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (7.35)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : సింగిల్ (1.30, 7.30)
: యమదొంగ (4.10, 10.30)
స్క్రీన్-2 : సింగిల్ (11.00 4.30, 10.30)
: హిట్-3 (1.30, 7.20)
స్క్రీన్-3 : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (10.20, 4.20, 7.20, 10.20)
: మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (1.20)

లలితామహల్: యమదొంగ (11.15, 2.15, 6.15, 9.15)
దేవి: సింగిల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హిట్-3 (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్